నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | అక్టోబర్10, 2023 | www.navatelangana.com


## సీఎం అల్పాహారం తనిఖీ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

పట్టణంలోని షాబునగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ఉదయం పాఠశాల హాజరయ్యేటప్పుడు ఏమైనా తిని వస్తున్నరాని ఆరా తీయగా అందరూ ఏమీ తినకుండానే వస్తున్నామని తెలిపారు. విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదపడే పోషకాలు కలిగిన అల్పాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, విద్యార్థులందరికీ సరిపడా అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, మండల పంచాయతీ అధికారి వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సారయ్య, హరి తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రోసిడింగ్ కాపీలు అందజేత

**నవతెలంగాణ-మునుగోడు**



మునుగోడు మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో అర్హులైన 325 మంది లబ్దిదారులకు మంజూరైన ప్రొసీడింగ్ కాఫీలను సోమవారం మండలంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని ఎంతోమంది నిరుపేదలకు అండగా ఉండి వారికి సొంతిల్లు కట్టించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీటీసీలు భీమనపల్లి సైదులు, ఈద నిర్మల శరత్ బాబు, సర్పంచులు మిర్యాల వెంకన్న, పగిళ్ల బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు అండగా సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఎంబీసీ చైర్మెన్ శ్రీనివాస్

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులకు అండగా ఉన్నారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని పశువుల సంత వద్ద నూతనంగా కుమ్మర్ల మట్టి పాత్రల తయారీ శిక్షణ కేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న వివిధ కులాల అభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ప్రజా ప్రతి, జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్ రైతుబంధు అధ్యక్షులు కే.లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దసురు నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, కుమ్మర సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, తోటపల్లి కిరణ్, టీచర్ ఎల్లయ్య, రాములు, ఏరుకొండ రాము, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, గణపురం వెంకటయ్య తదితర కుమ్మరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

- 39.44 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా
- జిల్లాలో ఏడు కేంద్రాల ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు
- కలెక్టర్ కర్ణన్

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్‌లో వానాకాలం 2023-24 సీజన్‌లో పత్తి కొనుగోళ్లపై సీసీఐ, మార్కెటింగ్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అగ్నిమాపక శాఖ, తూనికలు, కొలతలు శాఖ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సీజన్ పత్తి కొనుగోళ్ల ప్రారంభం కానున్న దృష్ట్యా పత్తి కొనుగోలుకు జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు సీసీఐ కేంద్రాలకు వచ్చిన రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును మొబైల్ నంబరుతో, బ్యాంకు ఖాతా నంబరుతో వేలి ముద్రల ద్వారా నవీకరణ ఆధార్ అథెంటిఫికేషన్ చేయించుకోవాలని, అలాంటి రైతుల వద్దనే సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. పత్తి రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకొని పత్తి మద్దతు ధర రూ. 7,020 పొందాలన్నారు. జిల్లాలో 5.66 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా 39.44 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. జిల్లాలో (7) కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అవి 1. నల్గొండ 2. చండూరు 3. మల్లేపల్లి 4. వెంకటేశ్వరనగర్ 5. నకిరేకల్ 6. చిట్యాల 7. శాలిగౌరారం కేంద్రాల క్రింద ఉన్న (25) జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు సీసీఐ ఏర్పాట్లు చేస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి, పి. శ్రీకాంత్ వివరించారు. సీసీఐ అధికారులు తగినంత సిబ్బందిని జిన్నింగ్ మిల్లులు వద్ద నియమించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని , అతి తొందరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, పీ. శ్రీకాంత్, సిసిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ జయ కుమార్, తూనికలు కొలతల శాఖ అధికారి రామకృష్ణ, సీపీఓలు, అగ్నిమాపక శాఖ అధికారి, మార్కెట్ కమిటి కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పారిశుధ్యం అస్తవ్యస్తం

- సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి
- జనాభా కనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలి
- దండెంపల్లి సత్తయ్య

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



పట్టణంలోని 11వ వార్డులో కంప చెట్లు పెరిగి వార్డు విస్తీర్ణానికి అనుగుణంగా మున్సిపల్ కార్మికులు లేక పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య ఆరోపించారు. ఆదివారం రాత్రి సీపీఐ(ఎం) 11 వ వార్డు శాఖ సమావేశం కతాల్ గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వార్డు విస్తీర్ణానికి అనుగుణంగా మున్సిపల్ కార్మికులు లేక డ్రెయినేజీ తీయడం కానీ, పిచ్చి మొక్కలు తీయడం కానీ చేయకపోవడం వలన పాములు, దోమలు స్వర్య విహారం చేస్తున్నయని, కుక్కలు, పందులు విచ్చలవిడిగా రోడ్ల వెంట తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నయన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు దోమల మందులు కొట్టించాలని, కుక్కలను పట్టుకు వెళ్లాలని కోరారు. వార్డు విస్తీర్ణానికి అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని కమిషనర్‌ను కోరారు. వార్డులో ఇంకా అనేక చోట్ల సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యవసరంగ ఉన్నచోట సీసీ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, సభ్యులు దండెంపల్లి యాదయ్య, పెరిక కృష్ణ, పర్వతం చంద్రబాబు, దండంపల్లి మారయ్య, పనస జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'జీపీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి '

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులకు 5 నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందికరంగా ఉందని, వెంటనే వేతనాలు చెల్లించాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలను పోషించుకోలేక గ్రామాలలో ప్రైవేటు వడ్డీలకు తెచ్చుకుని అప్పుల పాలవుతున్నారని తెలిపారు. చేసిన కష్టం డబ్బులు వస్తేనే కుటుంబాలు గడుస్తాయని నెలల తరబడి ఇవ్వకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని వెంటనే చెల్లించని పక్షంలో మరోసారి సమ్మె కైనా వెనుకాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆరూరి మల్లేశం,మహంకాళి బాలమ్మమేడి శంకరయ్య, సిరిపంగి యాదయ్య, నల్లబెల్లి రమణ, మహేష్, పెరక యాదమ్మ,పామమనగుల్ల రాములు, చిరుమర్తి బిక్షం, రెడపాక యాదయ్య, నక్క స్వప్న తదుపరులు పాల్గొన్నారు.

## వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదల చేయాలి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి పెంచిన వేతనంకు బడ్జెట్ కేటాయించి కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికుల ఖాతాలో వేతనాలు పెండింగ్ బిల్లులు వేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఉదయం అల్పాహారం కార్మికులపై అదనపు పని భారమని ప్రభుత్వం కార్మికుల శ్రమని దోపిడీ చేస్తున్నదని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, ఎస్‌కే. ఫాతిమా, రమణమ్మ ,ముత్యాలు, అలివేలు, కాశమ్మ, రమణ, నాగమ్మ ,మాణిక్య ,ముత్తమ్మ, కే.అలివేలు, మహేశ్వరి, పుష్పలత, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ జిల్లా ప్రజల అభీష్టం మేరకు మిర్యాలగూడ పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్ జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాదన సమితి నాయకులు కోరారు. సోమవారం మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటులో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందని, అర్హతలు, అవకాశాలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా చేయలేదని పేర్కొన్నారు. మిర్యాలగూడ పర్యటనలో ప్రజలు జిల్లా ఏర్పాటు ప్రధాన డిమాండ్‌గా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మంత్రి పర్యటన సంధర్భంగా ఉన్నా ఆశలను అడిఆశలు చేయొద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, దశరథ, దాసరాజు జయరాజు, జ్వాల వేంకటేశ్వర్లు, కొల సైదులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో జిల్లా కలెక్టర్ కార్యాలయం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



ఆరోగ్య సమస్య ఉందని చెప్పి అక్రమంగా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న వార్డన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని స్వయంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చి నెలరోజులు అవుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. అలాంటప్పుడు ప్రజావాణి నిర్వహించి ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే స్పందించి సూర్యాపేట జిల్లా మంఠంపల్లి మండలం నుండి ప్రభుత్వ అధికారులను తప్పు దోవ పట్టించి ఆరోగ్య సమస్య అని చెప్పి అక్రమ డిప్యూటేషన్‌పై నల్లగొండ జిల్లా నిడమానూరుకి వచ్చిన వార్డెన్ సత్యనారాయణ డిప్యూటేషన్ ను రద్దుచేయాలని కోరారు. నల్లగొండ జిల్లా ఎస్సీ వెల్ఫేర్‌శాఖ కార్యాలయంలోని అధికారులలో ఏలాంటి కదలికలు లేకపోవడం దేనికి నిదర్శనమో అర్థం కావడంలేదన్నారు. విషయంపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని, జిల్లా అధికారుల ఆలసత్వంపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి'

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**



ఆశా వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న వారిని చిట్యాల ఎస్సై ఇరుగు రవి సోమవారం అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించటాన్ని సీఐటీయూ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం వల్ల ఇందిర పార్క్ దగ్గర ధర్నాను రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనడం కోసం బయలుదేరితే ఎక్కడికక్కడ ప్రభుత్వం అరెస్టు చేయించడానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మహంకాళి పద్మ మేడి లావణ్య, గోలి జయసుధ, గంగుల స్వప్న, మల్లం పూజ, పత్తి అరుణ ఉన్నారు.

## 12న పుట్ట సత్తయ్య స్మారక స్థూపం ఆవిష్కరణ

**నవతెలంగాణ-నకిరేకల్**



మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పుట్ట సత్తయ్య స్మారక స్తూపం ఈనెల 12న ఆవిష్కరించనున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ తెలిపారు. సోమవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో నకిరేకల్ రూరల్, పట్టణ కమిటీల సమావేశం మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్ట సత్తయ్య చనిపోయేంతవరకు ఎర్రజెండాను వీడకుండా గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. చందుపట్ల గ్రామ ప్రజల మన్ననలు పొంది ఆదర్శ కమ్యూనిస్టుగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. స్తూపం ఆవిష్కరణ అనంతరం గ్రామంలో సంస్మరణ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వంటే పాక వెంకటేశ్వర్లు, ఒంటెపాక కృష్ణ, గంధ మల్ల బాలస్వామి, ఎరుకలి అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఏర్పుల తాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఈజ్ మెంట్ అమలు చేయాలని వినతి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని అందులోని బాటకు అడ్డంగా కంచవేసి మిగతా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై పోలీసులు న్యాయ సంబంధమైన చర్య తీసుకొని ఈజ్ మెంట్ అమలు చేయాలని మునుగోడు మండలం చీకటి మామిడికి చెందిన పలువురు బాధితులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో గల 51 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని గత 50 సంవత్సరాల నుండి సాగు చేసుకునే రైతులు బిజిలి నరసింహం, ఎల్లయ్య, జీడిమెట్ల లింగయ్య, అనంతరాములు, పాలకూరి రాములు, అనంత మారయ్య, కొమ్ము అశోక్‌లు గత 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిలోని బాటపై ఎన్నో ఏళ్లుగా నడుస్తున్నామని గత నెల 26వ తేదీన దోసకొండ వెంకన్న, స్వామి, జీడిమెట్ల బిక్షం, రాములు, యాదయ్య, జగన్, అశోక్ అనే వ్యక్తులు బాటకూ అడ్డంగా గాతూ తీసి కంచ వేసి దారి గుండా నడవకుండా ఇబ్బంది పేడుతున్నారని తెలిపారు. బాట ఉన్న బాటలేదని తప్పుడు సమాచారం చెబుతూ బాటలేదని బదిలిస్తున్నారని పేర్కొన్నారు. ఈజ్మెంట్ యాక్ట్ ప్రకారం చర్య తీసుకుని మాకు బాట ఇప్పించాలని కోరారు.



## పలు పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగింపు

**నవతెలంగాణ-మర్రిగూడ**

మండల కేంద్రంలోని పలు ప్రదేశాలలో సోమవారం నుండి ఎలక్షన్ కోడ్ అమలు కావడంతో ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించాలని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

## హాలియాలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

**నవతెలంగాణ-హాలియా**

వచ్చే ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించేందుకు సోమవారం హాలియా పట్టణంలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3గురు సీఐలు, 13మంది ఎస్ఐ లు, 100 మంది ఆర్‌ఏ ఫ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో అధికారుల సస్పెన్షన్

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖలో పలువురు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రస్తుత వానకాలం సీజన్‌లో యూరియా స్టాక్ లేనప్పటికీ ఉన్నట్టు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ముగ్గురు అధికారులను శనివారమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం మరో ఐదుగురు అధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మొదటగా దేవరకొండ ఏఈఓ వీరప్ప, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో టెక్నికల్ ఏవో గిరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌లను సస్పెండ్ చేయగా సోమవారం ఐదుగురు ఏవోలను సస్పెండ్ చేశారు. నల్లగొండ ఏవో సుమన్, చండూర్ ఏవో మల్లేష్, హాలియా ఏవో సంతోష్, చింతపల్లి ఏవో రామలింగేశ్వర్, చందంపేట ఏవో మల్లారెడ్డిలను సస్పెండ్ చేశారు. గతంలో యూరియా కొరతపై రైతులు ధర్నా చేయడంతో కొరతపై రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు నివేదిక తెప్పించుకొని 14 వేల మెట్రిక్ టన్నుల యూరియాకు 2000 మెట్రిక్ టన్నుల యూరియానే ఉన్నట్లు గుర్తించి తప్పుడు నివేదిక ఇచ్చినందుకు అధికారులపై చర్యలు తీసుకుంటూ వారిని సస్పెండ్ చేశారు. ఇదే విషయంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌ను సంప్రదించగా వాస్తవమేనని తెలిపారు.

## మునుగోడును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-మునుగోడు**

అన్ని అర్హతలు కలిగిన మునుగోడును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నిరసనగా మునుగోడు మండల హక్కుల సాధన సమితి బంద్ పిలుపునివ్వడంతో సోమవారం వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ సందర్భంగా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, మునుగోడు గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురికి నరసింహగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శీను, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మక్కెన అప్పారావు, మారగొని అంజయ్యగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యాసరాని దినేష్, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, ఎండీ.అన్వర్, ఈదులకంటి కైలాస్, పందుల సురేష్, పాలకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ కమిషనర్‌గా ప్రభాకర్‌రెడ్డి

**నవతెలంగాణ-నల్లగొండ డెస్క్**

నందికొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ప్రభాకర్‌రెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై నందికొండ మున్సిపాలిటీకి వచ్చారు. అంతకుముందు హాలియా కమిషనర్‌గా పనిచేస్తూ ఇన్‌చార్జి కమిషనర్‌గా నందికొండకు వీరారెడ్డి పనిచేశారు. నూతన కమిషనర్‌కు మున్సిపాలిటీ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కాన్షీరాం వర్ధంతి

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

ఒక ఓటు, ఒక నోటు అనే నినాదంతో 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేసిన మహోన్నతమైన వ్యక్తి కాన్షీరాం వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు గ్యార శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు చెర్కుపల్లి శాంతికుమార్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు ఆవిరేండ్ల ఆవిరేడ్ల ప్రశాంత్, కార్యదర్శి అన్ని మల్ల సైదులు, మధ్యాహ్న భోజన పథకం కార్మిక నాయకురాలు మేడి హంస, చందు, కోటి, నాగరాజు, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణకు మారుపేరు

## గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహం

- ప్రతిరోజూ విద్యార్థులకు వ్యాయామం, క్రమశిక్షణ



**నవతెలంగాణ-పెద్దవూర**

క్రమశిక్షణ అంటేనే గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల వసతి గృహ విద్యార్థులు. క్రమశిక్షణతో జీవించేవారు ఖచ్చితంగా ఉన్నత స్థానంలో ఉంటారని చెప్తుంటారు. వార్డెన్ బాలకృష్ణ తన పిల్లలే కాదు వసతి గృహాల్లో చదివే పిల్లలంతా క్రమశిక్షణతో ఉండాలని ఆయన భావిస్తుంటారు. పెద్దవూర మండలంలోని గిరిజన బాలుర వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ బాలకృష్ణ విద్యార్థులకు ఉదయం మెడిటేషన్, వ్యాయామం, సాయంత్రం, రాత్రి వేళల్లో స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యాబుద్ధులు నేర్పుతూ వారికి మంచి మార్కులు సాధించేలా అవగాహన కల్పించడం అయనకు వెన్నతో పెట్టిన విద్య. విద్యార్థులందరూ డ్రస్ సెన్స్‌ని కూడా పాటించాలని సలహాలు చెప్తూ సూచనలు ఇస్తున్నారు. ఎవరైతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే ఆ విద్యార్థికి హితబోధ చేసి దారిన పెట్టడం ఆయన ధ్యేయమట. గతంలో ఎంతోమంది ఇలాంటి విద్యార్థులను హితబోధ చేసి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని పేరు కూడా అతనికి ఉంది. అలాగే విద్యార్థులకు సమయం ప్రకారం భోజనం చేయడం, చదువుకోవటం, పడుకోవడం, వంటివి కచ్చితంగా పాటించాల్సిందే. అలా పాటిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాల్లోకి ఎదుగుతారని ఆయన నమ్మకం కూడా అందరికీ మార్గదర్శకంగా ఉండాలన్నదే ఆయన తపన. ఈ ఆశ్రమ పాఠశాలలో దాదాపు 370 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందరినీ ఒకే దారిలో పెట్టి విద్యార్థులందరికీ ఎలాంటి వైషమ్యాలకు తావు లేకుండా క్రమశిక్షణ నేర్పుతున్నారు. ఇతను గతంలో కూడా దామరచర్ల, మిర్యాలగూడలో వసతి గృహాల్లో పనిచేసినపుడు ఎంతోమంది విద్యార్థులకు తల్లిదండ్రులకు పెద్దలకు, అధికారులకు ఆదర్శంగా ఉండి జిల్లా స్థాయిలో అవార్డులను అందుకున్నారు. ఇలాంటి వార్డెన్ పెద్దవూరలో గత నాలుగేళ్లుగా విద్యార్థులకు బాసటగా ఉంటున్నారు. అయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వసతి గృహ రూపు రేఖలు మారాయి.

**మేము బాగా చదవ గలుగుతున్నాము**

**ఆశ్రమ పాఠశాల విద్యార్థి...బానావత్ సతీష్ (10వ తరగతి) తోఫ్‌చర్ల, మాడుగులపల్లి మండలం**



మావార్డెన్ సారు ఉదయం వ్యాయామం, మెడిటేషన్, సాయత్రం స్టడీ అవర్స్, సమయపాలన పాటిస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తుంటారు. రుచి కరమైన భోజనం, వార్డెన్ సార్ సమయ కరెక్ట్ టైమ్‌కు వస్తారు. ఎలా చదివితె మంచి మార్కులు సాధించుకోవచ్చు అనే ఏ కాగ్రతనను మాకు సలహాలు సూచనలు ఇస్తారు. దాంతో మేము బాగా చదవ గలుగుతున్నాము.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన ఆదర్శ పూర్వ విద్యార్థులు

**నవతెలంగాణ-నిడమనూరు**



ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ నియామక పలితాల్లో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థులు సాలికంటి వంశీ కళ్యాణ్, కమ్మంపాటి కొటేశ్ ఎంపికయ్యారు. దీంతో సోమవారం పాటశాల అవరనాలో విద్యార్థులకు పాటశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు. ఇద్దరూ విద్యార్థులు 2003- 15 ఏడాదిలో పాటశాలలో ఇంటర్ విద్యను పూర్తి చేశారు. ఇద్దరూ పూర్వ విద్యార్థులకు సివిల్ విభాగంలో ఉద్యోగాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు గంటోజి నవీన్ కుమార్, సోమయ్య తదితులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
మంగళవారం | అక్టోబర్ 11. 2023 | www.navatelangana.com

## ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ చీరలు

**• సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్**

**నవతెలంగాణ- తుంగతుర్తి**

ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ చీరలు అని గ్రామసర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు,గ్రామ యువకులకు ప్రభుత్వం అందజేసిన వివిధ రకాల క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు పంపిణీ చేసే విధంగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం బతకమ్మ పండగకు చీరల పంపిణీ ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి,ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, బీఆర్ఎస్ మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్ యాదవ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు రచ్చ నవీన్, వార్డు సభ్యులు గ్రామస్తులు, మహిళలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

**నవతెలంగాణ-మఠంపల్లి**



అటవీభూములకు పట్టాలివ్వాలని సోమవారం తెలంగాణ గిరిజన సంఘంఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రంఅందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యపాండు నాయక్ , జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ మండలంలో సుల్తాన్ పూర్ తండా, రామచంద్రపురం,భీమ్లా తండా,భోజ్య తండా, గుర్రంపూడ్ తండా, కృష్ణ తండా ,లాలితండా, చెన్నై పాలెం గత 40 సంవత్సరాలు నుండి గిరిజనులు పోడు భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు 2006 చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కేశ నాయక్, శీను ,లింగ నాయక్ ,నాగేశ్వరావు, బాలు నాయక్, మక్కా నాయక్ ,బద్రు శివ ,శంకర్ ,రాము ,తులసి ,చీనా, రవి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3 న ఎన్నికల నోటిఫికేషన్

**• నవంబర్ 30 న ఎన్నికలు**
**• డిసెంబర్ 3 న ఫలితాలు**
**• మొదలైన బ్యాలెట్ పోరు**

**నవ తెలంగాణ-సూర్యాపేట**




తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ ను సీఈసీ ప్రకటించింది. నాలుగు రాష్ట్రాలతో పాటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను కూడా సీఈసీ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నాడు కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు .రాష్ట్రంలో జరిగే ఎన్నికల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నవంబర్ 3 న తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుంది.అదే నెలలో 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.13 న నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. అనంతరం 15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణలు ఉంటాయి. నవంబర్ 30 న ఎన్నికలు జరుగుతాయి.డిసెంబర్ 3 న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. రాష్ట్రంలో ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. ఇవాళ్టి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తామని అన్నారు. వీవీ ప్యాట్ లు, ఈవీఎంలు సిద్ధం చేశామన్నారు.ఇప్పటివరకు ఎన్నికల నిర్వహణపై ఉన్న సస్పెన్స్ నేటి ప్రకటనతో తెరపడింది. దీంతో రాష్ట్రంలో, జిల్లాలలో పార్టీల మధ్య బ్యాలెట్ పోరు ప్రారంభం కానున్నది.ఈ నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధి ,విధానాలు,కోడ్ తదితర వివరాలను తెలిపారు.జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మొత్తంగా కలుపుకొని 963777 ఓటర్లు వున్నారు. ఇందులో పురుషులు 475375 మంది ఓటర్లు ఉండగా మహిళలు 488345 ఓటర్లు వున్నారు. ఇందులో భాగంగా సూర్యాపేటలో మొత్తం 235221 ఓటర్లు ఉండగా పురుషులు 115628,మహిళలు 119576 మంది ఓటర్లు వున్నారు. అదేవిధంగా హుజుర్ నగర్ లో మొత్తం 242711 ఉండగా పురుషులు 118664 మహిళలు 124030 వున్నారు. ఇక కోదాడ లో 237289 ఓటర్లు ఉండగా పురుషులు 116257 మహిళలు 121017 మంది తుంగతుర్తి లో 248556 మంది ఓటర్లు ఉండగా పురుషులు 124826 మహిళలు 123722 మంది ఓటర్లు వున్నారు. ఈ నియోజకవర్గ స్థాయిలో అత్యధికంగా తుంగతుర్తి లో 248556 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా సూర్యాపేటలో 235221 ఓటర్లు వున్నారు. ఇందుకు గాను జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా 2435 బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు 1911,1863 వీవీప్యాట్‌లను సిద్ధం చేశారు. ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని ఈ ఎన్నికల్లో అమలులోకి తీసుకొస్తామని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో నవంబర్ 30 న ఎన్నికలు జరుగుతాయి. అదేవిధంగా డిశంబర్ 3 న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల తో జిల్లాలో వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది.అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని వివిధ రాజకీయ పార్టీలు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సిబ్బంది పనిచేయాలని ఎన్నికల కమిషన్ సూచించింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ నిబంధనలను అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు పాటించాల్సి ఉంటుంది.జిల్లాలో గత కొన్ని రోజుల నుండి రాజకీయ పక్షాలు పరస్పర విమర్శలతో దుమ్మెత్తి పోసుకున్నాయి. పలుచన చేసే ప్రసారాలు హోరెత్తించాయి. సోషల్ మాధ్యమాన్ని హల్ చల్ చేసిన విషయం తెల్సిందే. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లా రాజకీయ సమీకరణాలు తుది రూపు దిద్దుకొనున్నాయి.కాగా బి.ఆర్.యస్ పార్టీ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సిట్టింగ్ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెల్సిందే. మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, సైదిరెడ్డి లు వివిధ అభివృద్ధి పనులు, పథకాల పేరుతో నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే విశ్త ప్రజలతో ప్రతి రోజు "టచ్" లో ఉంటూ పర్యటనలు చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు.దీంతో జిల్లాలో కార్యకర్తలు, నాయకుల మధ్య ఉత్కంఠ నెలకొంది. కాగా బీఎస్పీ నుండి మాత్రం డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ ను అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించిన విషయం తెల్సిందే.ఇక్కడ జానయ్య అజ్ఞాతంలో ఉన్నప్పటికీ ఆయన భార్య 13వ వార్డ్ కౌన్సిలర్ రేణుక నియోజకవర్గంలో పర్యటిస్తూ తన భర్తను గెలిపించాలని ప్రచారం చేస్తుంది. ఇక బిజెపి మాత్రం ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదు.కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల ప్రకటన విడుదల కాకపోవడంతో కొంత జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో గడువు 50 రోజులు ఉండటంతో ప్రధాన పార్టీలు ప్రచారానికి,ర్యాలీలు, బహిరంగ సభలు,రోడ్ షో లకు సమాయత్త మవుతున్నాయి. నగరా మోగడంతో జిల్లాలో ఎన్నికల వేడి మరింత గా రాజుకోనున్నది.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా చేయాలి

**• 24 గంటల్లో ప్రభుత్వ ప్రతినిధుల ఫొటోలు వివిధ పథకాల ప్రచార హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించాలి**
**• జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ వెంకట్రావ్**

**నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని నియమించిన ఎన్నికల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై దిశా నిర్దేశ్యం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు పత్రికా సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, ఇప్పటినుంచి ఎన్నికల ప్రవర్తన నియమాలు అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా అధికారులు అవగాహన పెంచుకోవాలని, నిష్పక్షిపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలని ఏ అభ్యర్థికి పార్టీకి మద్దతు తెలపడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో ప్రభుత్వ అధికారిక వాహనాలు మాత్రమే ఉపయోగించాలని ప్రైవేట్ వాహనాలను ఉపయోగించవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలను వెంటనే తొలగించాలని, నూతన శంకుస్థాపనలు చేయవద్దని , ఎన్నికల ప్రవర్తన నియమావళిని వెంటనే కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ శాఖల పరిధిలో నూతన మంజూరు, నూతన శంకుస్థాపనలు పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం పాఠశాల ఆసుపత్రి , ప్రభుత్వ భవనాలలో , గ్రామాల్లో, మున్సిపాలిటీ లో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ 24 గంటల తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఏ పార్టీకి సంబంధించిన సందేశాలు ఫార్వర్డ్ చేయవద్దని తెలిపారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు ర్యాలీలకు రెవెన్యూ డివిజన్ అధికారి పోలీస్ అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రకటనలకు సైతం అనుమతి తీసుకోవాలని 72 గంటల్లో ప్రైవేటు స్థలాలలో సైతం రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు ఫ్లెక్సీలు తొలగించాలని సూచించారు.అనంతరం ఏం సి సి, ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ, వి ఎస్ టీ, వి వి టి, టీం లకు నిర్వహించే వివిధ అంశాలపై మాస్టార్ట్ ట్రైనర్ పి. వెంకటేశ్వర్లు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా యస్.పి. రాజేంద్ర ప్రసాద్, ఆదనవు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్ రెడ్డి, ఆదనవు యస్.పి నాగేశ్వర్ రావు, డి.యస్.పి. లు జిల్లా అధికారులు, ఆర్.డి.ఓ లు , నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయాలి

**నవతెలంగాణ -తుంగతుర్తి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన పేదవారికి అందజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాసు కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన దళిత బంధు గృహలక్ష్మి పథకాలు కేవలం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలకు, పార్టీ కండువా కప్పుకున్న వారికి అందిస్తున్నారన్నారు. దీంతో పేద ప్రజలకు తీవ్ర నిరాశ చెందుతున్నారన్నారు .నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల తిరుమలగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకట్టించలేదని విద్యార్థులు చాలా దూరం పోయి చదువుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో అంతర్గత రోడ్లు మొత్తం గుంటల మయమైపోయాయని ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రోడ్లు వేయడం గాని కాలేజీలు నిర్మించడం గాని హాస్పిటల్లో కట్టించడం గాని గుర్తు లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్ రెడ్డి, పార్టీ మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ ,మల్లయ్య ,యాదగిరి, వెంకన్న ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ సాధనకోసం పోరాటం

**నవతెలంగాణ -చివ్వేంల**

వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో రాజకీయ రిజర్వేషన్ సాధన కోసం గుంపుల వద్ద నిర్వహించిన ఎన్ హెచ్ 65 జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చట్టసభల్లో వికలాంగుల జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారం దక్కాల్సిందేనన్నారు. త్వరలోనే వరంగల్ జిల్లా కేంద్రంగా వందలాదిమంది వికలాంగులతో ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కొల్లూరు ఈదయ్య బాబు జిల్లా సీనియర్ నాయకులు పేర్ల సోమయ్య యాదవ్ జిల్లా నాయకులు మున్న మధు యాదవ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదరమోహన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ భవనంకు శంకుస్థాపన

**నవతెలంగాణ -చివ్వేంల**

మండలంలోని వట్టిఖమ్మం పహాడ్ గ్రామంలో పది లక్షలతో యాదవ భవన్ కు మాజీ ఎంపీపీ రౌతు నర్సింహ రావు, మాజీ సర్పంచ్, శ్రీ లింగమంతుల స్వామి ధర్మ కర్త జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, గ్రామ సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్ లు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ల సహకారంతో నిర్మాణానికి భూమిపూజ చేశామని తెలిపారు. ఐలాపురం స్టేజి వద్ద 2 కోట్లతో 2ఎకరాల విస్తీర్ణంలో జిల్లా యాదవ భవన నిర్మాణం కి కేటాయించడం అభినందనీయమన్నారు. యాదవుల అభివృద్ధి కి తోడ్పాటు చేస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ,సూర్యాపేటలో కారు గుర్తు ఓటు వేసి రుణం తీర్చుకోవాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ వచ్చింది.. కానుక తెచ్చింది

**నవతెలంగాణ- తుంగతుర్తి**

బతుకమ్మ పండుగ వచ్చింది... కానుక తెచ్చింది... అని మండల పరిధిలోని సంగెం గ్రామ సర్పంచ్ ఏశమల్ల సుశీల సామేల్ అన్నారు. సోమవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకు... చేనేత కార్మికులకు పని కల్పించేందుకే... బతుకమ్మ పండుగ సారేగా ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని మతాలకు అన్ని పండుగలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎలేజర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపసర్పంచ్ అనిత లింగయ్య, వాడు మెంబర్లు నాగేష్, శోభారాణి ,వెంకట్ రెడ్డి, ప్రశాంత్, ప్రవీణ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌కు, జగన్‌ను ఇంటికి సాగనంపడం ఖాయం

**• టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాతాల రామ్ రెడ్డి**

**నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**

తెలంగాణలో కేసీఆర్‌ను ఫామ్ హౌస్ కు, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ను ఇంటికి సాగనంపడం ఖాయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాతాల రామ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ నుంచి వాణిజ్య భవన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపి మాట్లాడారు. స్కిల్ డెవలప్ మెంట్ పథకంలో అవినీతి జరిగిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నీ అక్రమంగా దోషిగా ధ్రువీకరిస్తూ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్ కక్ష సాధింపు చర్యలో భాగంగానే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయించారని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి కృషిచేసిన గొప్ప నాయకుడిని అరెస్టు చేయించి ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో రాక్షస పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ వెంకన్న నాయక్, గాజుల వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, చిట్టి పల్లి సైదులు, గోవిందా చారి, జనార్ధన చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తల ముందస్తు అరెస్టు

**నవతెలంగాణ -నాగారం**



ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వెళుతున్న ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో ఆశ కార్యకర్తలు నాతి జయమ్మ, యానాల విజయలక్ష్మి, ఎమిలియ, ఇందిరా, సంధ్య జానకమ్మ, మట్టమ్మ, చిలుకమ్మ, శైలజ, ఉమ, రోజా, నాగమణి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. 30ఏండ్ల నుండి మధ్యాహ్నం భోజన కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎల్లావుల సూరమ్మ, పిల్లుట్ల లక్ష్మి, జక్కుల నాగమణి, సత్యవతి, విశాలాంధ్ర, లక్ష్మి వరలక్ష్మి లక్ష్మి, పద్మ, సామ్రాజ్యం, వెంకటమ్మ ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'రాబందుల పథకంగా దళితబంధు'

**నవ తెలంగాణు-గరిడేపల్లి**

దళితబంధు పథకం రాబందుల పథకంగా మారిందని టీడీపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్ ఆరోపించారు. మండ లంలోని తాళ్లమొల్కాపురం గ్రామంలో ఆదివారం దళితబంధు పథకం ఎంపికలో అవకతవకలు జరిగాయంటు దళితులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలికి సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు. తాళ్లమొల్కాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, గ్రామసర్పంచు బినామీలకు, ఎమ్మెల్యే అనుచరు లకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ర్యాలీకి కాంగ్రెస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వట్టికూటి బాబు, టిడిపి రైతుసంఘం అధ్యక్షులు వట్టికూటి అంజయ్య, వట్టికూటి లింగయ్య, మండవ శేషయ్య, పెండెం ధనంమూర్తిలు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు కోట సాలయ్య, పోలేపల్లి రాంబా బు, కత్తి వెంకటేశ్వర్లు, కత్తి సైదులు, కుర్రి పీటర్. నకిరకంటి వీరస్వామి, కోట సుధాకర్, కోట గోపి, అవిలేని అంజయ్య, మహేష్, జానయ్య, అబ్బి, వంశీ, అబ్బురం, స్థాయి, రామకృష్ణ, కాశమ్మ శకుంతల, మచ్చ పద్మ, కోట ధనమ్మ జానమ్మ, కోటమ్మ, లలిత, గురవమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలని వినతి

**నవతెలంగాణ -హుజూర్ నగర్**

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా ఎటువంటి జాప్యం లేకుండా రైతులందరికీ లక్షలు రుణమాఫీని వెంటనే చేయాలని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమేరకే రుణమాఫీ అయిందని పూర్తిస్థాయిలో లక్ష రూపాయల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవిధంగా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సీపీఐ గరిడేపల్లి మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, ఆ సంఘం కార్యదర్శి జక్కుల రమేష్ ,జక్కుల రమణ రవికుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా సైదులు

**నవతెలంగాణ -నాగారం**



నాగారం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎర్ర సైదులు గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సూర్యాపేట రూరల్ ఎస్సైగా పనిచేసి బదిలీపై నాగారం వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ ముత్తయ్యను విఆర్ కు అటాచ్ చేసినట్టు తెలిపారు. ఆయన వెంట ఏ ఎస్ ఐ వెంకట రాములు కానిస్టేబుల్ లు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**నవతెలంగాణ-మునగాల**



మండలంలోని విజయరాఘవాపురం గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో పల్లె ప్రగతితో రూపుదిద్దుకున్న పబ్లి క్ పార్క్ లో గదుల నిర్మాణం.సీసీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అ నంతరం బతుకమ్మ చీరల పంపిణీ చే శారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెబల్లె యశోద రమేష్, ఉప సర్పంచ్ గుండు లింగారావు, పంచాయతీ కార్యదర్శి జొ న్నలగడ్డ సుధాకర్, వార్డు మెంబర్లు గో దేశి కోటయ్య, పస్తం వెంకటేష్, ఓమిడాల అనూష, కోఆప్షన్ మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, గ్రామ పెద్దలు గుండు నరసయ్య, సుంకర రమేష్ బాబు, పాల్గొన్నారు.

## రైతురుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

**• వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించాలి**

**నవతెలంగాణ- కోదాడరూరల్**

రాష్ట్రంలో రైతులందరి రుణాలు ఏకకాలంలో మాఫీ చేసి వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు. ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతాంగ సమస్యలపై ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్షలోపు రుణాలు అన్ని మాఫీ చేస్తామని చెప్పి నేటికీ ముప్పై శాతం మాత్రమే రుణమాఫీ చేయడంతో డెబ్బై శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి అన్నేం పాపిరెడ్డి, షేక్. లతీఫ్, మాతంగి ప్రసాద్, గాంధీ, తమ్మినేని రమేష్, మందారపు బిక్షయ్య, కొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిథిఅధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-కోదాడరూరల్**

కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.నాగు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు 2023-2024 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు-1,రాజనీతి శాస్త్రం- 2 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నెట్,సెట్, పి హెచ్ డి తోపాటు బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు . ఈ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 12 లోపు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు.

## డ్రైవర్లు కార్మికుల మధ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నడుచుకోవద్దు

**నవతెలంగాణ -హుజూర్‌నగర్**



రైస్ మిల్ డ్రైవర్లు కార్మికుల మధ్య జరిగిన ఒప్పందానికి వ్యతిరేకంగా నూతన రైసు మిల్లుల యజమానులు గాని ,పాత యజమాన్యం గాని నడుచుకోవద్దని కార్మిక సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. సోమవారం బీఆర్‌టీయూ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య రాము, బీఆర్‌టీయూ పట్టణ నాయకులు చింతకాయల మల్లయ్య కార్మికుల ఆధ్వర్యంలో మిల్లు డ్రైవర్ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలన్నారు. కొన్నేండ్లుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న వారు రైస్ ఇండస్ట్రీస్ నమ్ముకుని పనిచేస్తున్నారని యాజమాన్యాలు యూనియన్ మధ్య జరిగిన అగ్రిమెంట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే డ్రైవర్లను కాంట్రాక్టర్లు యాజమాన్యం తీసుకోవాలని నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. త్వరలో తమ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామని తమ సమస్యలను యజమాన్యానికి తెలియజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చలువాది జానయ్య. ఆకుల కోటేశ్వరరావు. ఎర్రయ్య వెంకన్న. పర్వతాలు .వెంకట్ రెడ్డి. తిరుపతయ్య. మల్లేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం

**నవతెలంగాణ-పెన్ పహాడ్**



వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరమని గడ్డిపల్లి కెవికె సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జి బి.లవకుమర్ అన్నారు. మండల కేంద్రంలో ఐటీఎం,ఓరియంటల్ యూనివర్సిటీకి చెందిన బీఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు సోమవారం నిర్వహించిన గ్రామీణ అవగాహనా సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ ద్వారా అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి , గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎ కిరణ్, రైతులు మోహన్ రావు, వనమ్మ లక్ష్మణ్ రావు, సైదులు, సోమయ్య, మల్లయ్య, సతీష్, శ్రీనివాస్, నాగరాజు మరియు ఓరియంటల్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినులు రసజ్ఞరెడ్డి, నిఖితరెడ్డి, నందిని, రేణుక, సాద్విక పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | అక్టోబర్ 10, 2023 | www.navatelangana.com


## పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి గొర్రెల మేకల పెంకుందారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ఆధ్వర్యంలో సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా వర్షం వర్గ శాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలకు సబ్సిడీ గొర్రెలు ఇస్తున్నామని చెప్పుకుంటూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కోడ్ సాకుతో మళ్లీ ఈ పథకాన్ని వాయిదా వేస్తే వచ్చే ఎన్నికల వరకు కాలయాపన చేస్తుందన్నారు. బయలుదేరిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, కాకరాల మద్దెపురం బాల నరసింహ, దేవుని బాలయ్య, భువనగిరి వలిగొండ రామన్నపేట పోచంపల్లి మండలంతో పాటుగా జిల్లా వ్యాప్తంగా గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంప్‌ను పోచంపల్లి మండల వ్యాప్తంగా పేదలు సద్వినియోగం చేసుకోవాలని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి.యుగంధర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపు (బుధవారం) యశోద హాస్పిటల్ మలకపేట్ వారిచే ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ హెల్త్ క్యాంప్ లో గుండె, ఎముకలు, కంటి, జనరల్ ఫిజీషియన్, స్త్రీల వైద్యనిపుణులు వచ్చి ఉచితంగా హెల్త్ చెకప్ చేయనున్నారని తెలియజేశారు. బుధవారం ఉదయం 9.00 నుండి సాయంత్రం 5.00 గం వరకు ఈ హెల్త్ చెకప్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రుద్ర చంద్రప్రకాశ్ ప్రధాన కార్యదర్శి ఆడేపు అరవింద్ సహాయ కార్యదర్శి ఆటిపాముల దర్మెందర్,కోశాధికారి సూరేపల్లి జగదీష్ మరియు సంఘం కార్యవర్గ సభ్యులు ముషం శ్రీనివాస్ మధినాల మహేష్,బింగి భాస్కర్,చిలువెరు ఉదయ్ ఎలే శివ శంకర్ భోగ సాయి తేజ గార్లు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్





మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు పన్నెండవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2022 మార్చిలో రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు 2000 రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. 2023 జూలైలో వేతనాలు పెంచుతున్నామని జీవో నెంబర్ 8 విడుదల చేసినప్పటికీ పెంచిన వేతనం అమలు చేయలేదని విమర్శించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బొడ భాగ్య, జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, సిపిఎం పట్టణ కార్యదర్శి, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు చెరుకు వసంత, అంజమ్మ, నాగమణి, బాగ్యమ్మ, పొగాకు లక్ష్మయ్య, నాయకులు అశోక్ గౌడ్ , ఆలేటి వెంకటేష్ , వంగూరి అంజమ్మ, గోరేటి బాలమ్మ, లక్ష్మి, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:**

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింతగింజ చంద్రమ్మ, భద్ర బోయిన చంద్రకళ, ఎండి ఉస్మాన్, కట్టెల పద్మ, ఎర్రోళ్ల అమృత, ఏనుగుల భారతమ్మ, సురివి అనిత, పులికొండ సుగుణమ్మ, సిఐటియు మండల కన్వీనర్ రాచకొండ కృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య, పిన్నింటి అరుణ పాల్గొన్నారు.



## ఓకే సారీ లక్ష రుణమాఫీ చేయాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 1లక్ష రూపాయల రుణమాఫీ ఒకేసారి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పైళ్ల యాదిరెడ్డి కొల్లూరి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున రైతులకు రుణమాఫీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వా%ఉ% చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పైళ్ల యాదిరెడ్డి కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45 శాతం మందికే రుణమాఫీ చేయడం జరిగిందని మిగతా 55 శాతం మంది రైతులకు వడ్డీల పేరుతో బ్యాంకులోనే జమ చేసుకుంటున్నారని తక్షణమే అందరికి రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, నాయకులు జక్క దయాకర్ రెడ్డి, తెడ్డ ఆంజనేయులు, సోమన ఐలయ్య స్వామి, మనోహర్ గౌడ్, రాజు రెడ్డి, ఉప్పల మారయ్య, మరుపాక వెంకటేష్ కృష్ణ లు పాల్గొన్నారు.

## స్థలము కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరి

పద్మశాలీలకు భువనగిరి పట్టణంలో జిల్లా కార్యాలయ భవనం, పట్టణ కార్యాలయ భవనం ఏర్పాటుకు ప్రధాన కూడలిలో 1000 గజాల స్థలాన్ని కేటాయించవలసిందిగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్వర్లు భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి నికోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, బింగి వైకుంఠం గారు బింగి జంగయ్య పాల్గొన్నారు.

## డీఈఓ హామీతో సమ్మె తాత్కాలిక వాయిదా

నవతెలంగాణ భువనగిరి రూరల్





పెండింగ్ బిల్లులు మరియు పెంచిన వేతనం చెల్లించాలని సెప్టెంబర్ 20 నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఎట్టకేలకు సోమవారం మధ్యాహ్న భోజన వంట కార్మికులు, ఏఐటీయూసీ నాయకత్వంతో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. చర్చల సందర్భంగా డీఈఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ రిలీజ్ కావడంతో ట్రెజరీకి పంపించామని, ట్రెజరీ ద్వారా కార్మికుల బ్యాంకు ఖాతాలో అతి త్వరలో వచ్చేటట్టుగా ప్రయత్నం చేస్తామని అల్పాహారం గురించి అదనపు డబ్బులు చెల్లిస్తామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ నాయకులు మనేమ్మ సంధ్యా, లక్ష్మీ, నిర్మల పాల్గొన్నారు.

## శ్రీనివాస్, అంజయ్యలకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌను

మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన పోరెడ్డి శ్రీనివాస్, ఎలగల అంజయ్యకు సంఘం మాజీ అధ్యక్షలు యేలుగల స్వామి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా యేలుగల. పాపయ్య, ఉపాధ్యక్షులుగా గాండ్ల రమేష్, తోట బాలరాజు, గుడారం శ్రీనివాస్, కందుల యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎలుగల శివ, కార్యదర్శులుగా సోమశిట్టి మహేందర్, లక్కాకుల ఉప్పలయ్య మడికొండ బాలరాజు, ప్రచార కార్యదర్శిగా, భాషెట్టి రమేష్, కోశాధికారిగా, పత్తి రాములు, కార్యవర్గం కార్యవర్గ సభ్యులుగా ఎలుగల మహేందర్, పూల మహేందర్, వెలుగల జగన్ మోహన్, మన్నె సంతోష్, యేలుగల వెంకటేష్, జంగిటి యాదగిరి, గౌరవ సలహాదారులు, యేలుగల స్వామి, చిరుగ శ్రీనివాస్, యేలుగుల కుమారస్వామి, పంతం కృష్ణ, రాంబాబు, భూపతి పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ప్రదీప్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పడిగెల ప్రదీప్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తనను యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యారెంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో సోమవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారంటీ కార్డును ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలను ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఎంపిటిసి లక్ష్మీ రాం మల్లయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు బంధారపు మధు, యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు, కలకుంట్ల లోకేష్, యూత్ గ్రామశాఖ అధ్యక్షులు బలవంతుల అశోక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్త్యాల బిక్షపతి, భీమాని శ్రీనివాస్, మాటూరి రవి, భువనగిరి అయోధ్య, చిట్యాల శ్యాంసుందర్, అక్షయ్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు 100శాతం అమలు చేయాలి



- జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కమిషన్ నిబంధనలను వంద శాతం అమలు చేయాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సెక్టార్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలు, ఆదర్శ ప్రవర్తనా నియమావళి, పోలింగ్ స్టేషన్ల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో, పబ్లిక్ ప్లేసులలో, కూడళ్ల వద్ద, ప్రయివేటు ఆస్తులలో వాల్ పెయింట్స్, ఫ్లెక్సీలు, ప్రచార సామాగ్రి తొలగింపు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల ప్రచారానికి వాడకుండా చూడడం, వెబ్సైట్లలో ఫోటోలు తొలగించడం, అక్రమ మద్యం నిల్వలు, రవాణాపై నిఘా, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, వల్నరబుల్ మ్యాపింగ్, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు వెంట తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, ప్రచార కార్యక్రమాలపై పరిశీలన, ఎ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను మానిటరింగ్ చేయడం తదితర ఎన్నికల ప్రక్రియపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు విడుదల అయినందున ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించి, ఎన్నికల నిర్వహణను సజావుగా నిర్వహించాలని, ఎన్నికల విధి విధానాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవి కుమార్, ఎసిపిలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, వివిధ విభాగాల నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది లు పాల్గొన్నారు.

**ఈవీఎంల తనిఖీ:**

కలెక్టరేట్ కార్యాలయంలోని ఇవిఎం, వివిప్యాట్ యంత్రాల గోడౌన్‌ను సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టరు టి వినయ కృష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. వారి వెంట బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బట్టు రామచంద్రయ్య, సిపిఎం పార్టీ ప్రతినిధి బట్టుపల్లి అనూరాధ, కలెక్టరేట్ ఎన్నికల అధికారి నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేష్ ఉన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో టిఆర్ఎస్ నాయకుల ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ/ మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటని వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. పైగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను టిఆర్ఎస్ కార్యకర్తల పథకాలుగా మారుస్తున్నారని గత ప్రభుత్వాలు నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రజలందరి సమక్షంలో రాజకీయాలకతీతంగా గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించే వారని కానీ నేటి ప్రభుత్వం ఆ పథకాలను తమ పార్టీ కోసం కేటాయించిన పథకాలుగా మార్చుకుంటున్నారని వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు.ఆనేక గ్రామాల్లో రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్నారని ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంగనామాలు పెడుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్న తమ పార్టీ నాయకుల విధానాలను వ్యతిరేకించాలని కోరారు.మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కోసం సుమారు 5వేల పైగా లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ/మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక విషయంలో టిఆర్ఎస్ నాయకులు ఎవరికి కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కింద ఇస్తామని పదేపదే చెబుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు నెలల నుంచి ఊరించడం తప్ప బీసీలకు,మైనార్టీలకు ఒక్కరికి అంటే ఒక్కరికి లక్ష రూపాయల రుణాలు అందించిన పరిస్థితి లేదని దీనికి ఎప్పుడు ఇస్తారు?? బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, రమేష్, నరసింహ, బాలయ్య, సత్తయ్య, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## 'వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు'

నవతెలంగాణ యాదగిరిగుట్ట



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని నల్లగొండ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు, బొమ్మలరామారం, మోటకొండూరు, ఆత్మకూరు, రాజాపేట మండలాలలోని తూముకుంట, చాడ, దిలావర్పూర్, పల్లెర్ల, కొల్లూరు, కొలనుపాక, మందనపల్లి, సోమరం గ్రామాల నుంచి సుమారు 500 మంది ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరినారు. అనంతరం గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెయింటర్ల సంఘం తరపున ఆలేరు నుంచి పుల్లూరి రవి, కొల్లూరు శ్రీను, జగన్మోహన్ రెడ్డి, నల్ల నరహరి, గడపాటి మంగయ్య కొలనుపాక నుండి అమ్మగానికి క్రాంతి, దుబ్బుల కరుణాకర్, జంగా నాగరాజు, సోమరం నుంచి జంగా రమేష్, జంగ శ్రీకాంత్, మందన పల్లి నుండి పంగ దశరథ, సుంచు రాము, వంగపల్లి నుంచి బెల్లంకొండ కృష్ణ, జమ్ము శ్రీనివాస్, రఘునాథపురం నుంచి కలకుంట్ల మధు, కల కుంట్ల జాంగిర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డీలర్ల సంఘ రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, ఏఎంసీ ఎక్స్ ప్రెసిడెంట్ గడ్డమీద రవీందర్ గౌడ్, పెయింటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పి కిషన్, పెయింటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కే నర్సింగరావు, ఎంపిటిసి గిద్ద కరుణాకర్, సర్పంచ్ రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## కొత్తపేట పీవీటీ మార్కెట్‌లో లక్కీ స్కీం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

హైదరాబాద్ కొత్తపేటలోని పీవీటీ మార్కెట్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 9 నుండి 13 వరకు లక్కీ డ్రా స్కీమ్ జరుగుతుందని పివిటి మార్కెట్ మేనేజర్ జెల్ల నరసింహ తెలిపారు. సోమవారం నుంచి పివిటి మార్కెట్లలో ప్రతి ఒక్క షాపులో వెయ్యి రూపాయల కొనుగోలుపై ఒక గిఫ్ట్ కూపన్ ఇస్తామని పివిటి ఫౌండర్ కమిటీ చైర్మన్ భారత పురుషోత్తం, పివిటి మర్చంట్ కమిటీ అధ్యక్షులు కైరంకొండ ధనంజయ సోమవారం లక్కీ డ్రాలను ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కమిటీ సహాయ కార్యదర్శి రచ్చ కృష్ణమూర్తి, కోశాధికారి కైరంకొండ సత్యనారాయణ, డైరెక్టర్ జెల్ల లక్ష్మీనారాయణ, మర్చంట్ కమిటీ ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి తడక కృష్ణ, కోశాధికారి చెరుకు బిక్షపతి పాల్గొన్నారు.

## ఖాళీస్థలాల దుర్వినియోగంపై విచారణ జరపాలి

నవతెలంగాణ-వలిగొండ

మేజర్ గ్రామపంచాయతీల వెంచర్లలో ఖాళీ స్థలాలు అమ్మకం, నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వెంచరులో ఖాళీగా వదిలిన 1150 గజాలు స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పట్టణంలో పది వెంచర్లలో 10శాతం ఖాళీ స్థలాలను గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల, గ్రామ పంచాయతీ నిధులు నిబంధనలు విరుద్ధంగా డ్రా చేసుకుని దుర్వినియోగానికి పాల్పడ్డట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. డిటిసిపి అధికారుల అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మడిగల పేర 50 లక్షలు వసులు కాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించి గ్రామపంచాయతీని నష్టపరిచినట్లు తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా రివిజన్ కంప్యూటర్ ఆపరేటర్ నియమించుకొని నిధుల దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, జ్ఞానబోయిన యాదగిరి, కృష్ణ, లక్ష్మయ్య, నరసింహ ఉన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం



- మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 8,10,11,13,14 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. మిగిలి ఉన్న సమస్యలను పరిష్కారం చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషిచేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, సందగల్ల విజయసతీశ్‌గౌడ్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, సుల్తాన్ రాజు, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, ఆలె నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, షాదీఖానా చైర్మన్ ఎమ్‌డి.ఖలీల్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, చెవగోని వెంకటేశ్‌గౌడ్, పోలోజు శ్రీనివాస్‌చారి, సుభాశ్‌చారి, వీరమల్ల యాదయ్యగౌడ్, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, తొర్పునూరి జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన జాగృతి విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి



ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగ నియామక పరీక్షలో 10 మంది జాగృతి కళాశాల విద్యార్థులు ఉడుత మమత, కీసర స్నేహ, సందీప్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనిల్, సాయి, మౌనిష్ , మహేష్, జెట్ట ఉమా, అఖిల ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.సూర్యనారాయణరెడ్డి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాలను క్రమశిక్షణతో నిర్వహించాలని, సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఉద్యోగాలను చేస్తూనే గ్రూప్ ఎగ్జామ్స్ కి కూడా సన్నద్ధులు కావాలని, గ్రూప్స్ ద్వార మంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించ వచ్చు అని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎస్ ఐ ఉద్యోగ నియామకాల్లో 5 మందివిఆర్ఓ ఉద్యోగ నియామకాల్లో 15 మంది జాగృతి విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఈ విధంగా ప్రతి ఒక్క ఉద్యోగ రెక్రూట్ మెంట్ లో జాగృతి విద్యార్థులు తమ ప్రతిభ ను చూపడం తమకు గర్వ కారణం అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నవీన్, అకులు పి వెంకటేష్, బి ఉపేందర్ రెడ్డి, అర్. వీరేందర్, ఇస్తారి పాల్గొన్నారు.

## వంటగది నిర్మాణానికి ఎంపీపీ శంకుస్థాపన

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్లో వంట గది నిర్మాణానికి సోమవారం ఎంపీపీ గుప్త ఉమాదేవి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, సర్పంచ్ శిఖిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగొని గాలయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, ఏఈ జానయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు బాలు నాయక్, వినుకొండ శ్రీను, కోడూరు ముత్యాలు, చింతకింది ఉష, చిరంజీవి, కొండా నవీన్, పులమొని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండలంగా మత్స్యాద్రి వేములకొండ అరూర్

*(see below)*

## స్టోరేజ్, అగ్రి అవుట్లెట్ భవన నిర్మాణ శంకుస్థాపన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి, చిన్న కందుకూరు గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వంగపల్లి ద్వారా మంజూరైన స్టోరేజ్, అగ్రి అవుట్లెట్ భవన నిర్మాణాలను నల్లగొండ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మాట్లాడితే కార్మిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో కొల్ల మదన్ మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండలంగా మత్స్యాద్రి వేములకొండ అరూర్

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అంతర్భాగంగా ఉన్న 10 గ్రామాలను కలుపుకొని మత్స్యాద్రి వేములకొండ అరూరు పేరుతో నూతన మండలంగా ఏర్పాటు చేస్తు ప్రభుత్వం గెజిట్ నోట్ విడుదల చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. పరిపాలన సౌలభ్యం, ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం మండలంలోని అరూరు, వేములకొండ, ముద్దాపురం, వెంకటాపురం, చిత్తాపురం, గుర్నాథపల్లి, గంగాపురం, గోపరాజు పల్లి, నర్సాపురం, దుప్పెల్లి 10 గ్రామాలతో కూడిన నూతన మండలాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన మండలంగా ప్రకటించినందుకు ఆయా గ్రామాల ప్రజలు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన మండలం ఏర్పాటు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలుగా లత

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎ లతని నియమిస్తూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, ఎంఎ ఎజాజ్, పిఏసిఎస్ డైరెక్టర్ కే. సాగర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు. దీప , అనిత, ఎగిడి శ్రీశైలం, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని 12, 13వ వార్డు లో ప్రగతి నగర్ తాత నగర్ లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ను మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి రూ.12 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నరసింహ చారి , 12వ వార్డ్ ముదిరి లక్ష్మి సతీష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాగంటి నరసింహ, సభ్యులు నిమ్మల యాదగిరి, ఏలూరి బిక్షపతి, గుర్రాల మల్లేష్, గుర్రాల నరసింహ, మంద అశోక్, మంద బాబు, గుర్రాల శ్రీశైలం, గడిల ప్రభాకర్, జిన్న కృష్ణ, పెంట గణేష్, పెంట శీను, కూర నరసింహ, గుర్రాల శ్రీనివాస్, యాట నాగరాజు, కూర మల్లేష్, కూర శ్రీశైలం, గుర్రాల శివ, సామల భాస్కర్, సోను, 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నరసింహ చారి గారు, 12వ వార్డ్ ముదిరి లక్ష్మి సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్



మాన్యశ్రీ కాన్షీరామ్ 17వ వర్ధంతిని బీఎస్పీ మండల అధ్యక్షులు తగరం సుభాశ్ చంద్రబోస్ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్ను నర్సింహా, మారయ్య, కత్తుల పద్మ, పరమేష్, లింగస్వామి, రమేష్, రాములు, ఉదయ్, తరుణ్, హరికృష్ణ, రవితేజ, వెంకటేష్, నితీష్, యాదగిరి పాల్గొన్నారు.

## రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 15, 16, 17 తేదీలలో మహబూబ్ నగర్‌లో నిర్వహించే డీటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.వెంకటేశం కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో రజతోత్సవ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో జాతీయ విద్యా విధానం తదితర అంశాలపై మూడు రోజులపాటు సందేశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాకుబ్ అలీ, భూపాల్, శాలిగౌరారం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, సైదులు, సంఘ బాధ్యులు నరసింహ చారి, గోపాల్, యాదగిరి, అంజయ్య, నగేష్ పాల్గొన్నారు.

## 'చేగువేరా స్ఫూర్తితో పోరాడదాం'

నవతెలంగాణ-నకిరేకల్

క్యూబా ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ యోధుడు చేగువేరా స్ఫూర్తితో ఉద్యమించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి అధ్యక్షతన చేగువేరా వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ, పీడన, అసమానతలు లేని వ్యవస్థను క్యూబాలో చేగువేరా నిర్మించాడన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను యువత ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, జిల్లా అధ్యక్షుడు మామిడోసు వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జ్వాల వెంకటేశ్వర్లు, సిలువేరు జానయ్య, అంబటి వెంకన్న, బూరుగు సత్తయ్య, జానపాటి దేవయ్య పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, నాయకులు రావుల లింగయ్య,బండారి వెంకన్న, వేముల శంకర్, దేవరకొండ జానయ్య, పసుపులేటి సోమయ్య, చెరుకు సైదులు పాల్గొన్నారు.

# 15 లక్షలు స్వాహా

- స్త్రీనిధి డబ్బులు మాయం చేసిన వీఓఏ
- విచారించిన అధికారులు



నవతెలంగాణ -పెన్‌పహాడ్

రాష్ట్ర సర్కారు మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఆడబిడ్డకు అన్ని రకాలుగా చేయూతనివ్వాలని మహిళా సంఘాల సభ్యులకు మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి వివిధ రకాల వ్యాపారాలను చేసుకునేందుకు స్త్రీనిధి బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీకే రుణాలందిస్తుంది. దీంతో ప్రతి మహిళ సంఘంలో చేరి రుణ సహాయంతో ఏదో ఒక వ్యాపారం ప్రారంభించి తన కాళ్లమీద తాను నిలబడే స్థాయికి ఎదుగుతున్నారు. ఈ విధంగా తీసుకున్న రుణాలు పొందటంలో, రుణాలను వాయిదాల పద్ధతిలో చెల్లించడంలో విఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)ల పాత్ర కీలకంగా ఉంటుంది. ప్రతినెలా వీఓఏలు డబ్బులు వసూలు చేసి సంబంధిత లోన్ అకౌంటులో జమ చేస్తారు. ప్రతినెలా వీఓఏల వసూళ్లను సీసీలు క్లస్టర్ల వారీగా పర్యవేక్షిస్తారు. మండల స్థాయిలో ఏపిఎం పర్యవేక్షిస్తారు. ఈ క్రమంలో నారాయణగూడెం గ్రామానికి చెందిన విఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) కుర్రి ప్రమీల ఇందుకు పూర్తిగా భిన్నంగా చేస్తూ వంద కాదు.. వెయ్యి కాదు ఏకంగా 15 లక్షల స్త్రీనిధి డబ్బును మాయం చేసింది.

గ్రామస్థుల వినతి మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో 24 మహిళా సంఘాలు 152 సంఘాల సభ్యులతో గత సోమవారం బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ బహిరంగ విచారణలో రూ.15 లక్షల 17 వేల నగదును బ్యాంకులలో జమ చేయకుండా వీఓఏసొంత ఖర్చులకు వాడుకున్నట్లు బహిర్గతమైంది. గ్రామస్తులు, మహిళా సంఘాల బాధ్యులు వీఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) కుర్రి ప్రమీలను నిలదీశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నెల రోజుల్లో నగదు మొత్తాన్ని జమ చేస్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో అధికారులు గ్రామం నుండి వెనుదిరిగారు. మహిళా సంఘాల డబ్బును బ్యాంకుల్లో జమ చేయకుండా సొంతానికి వాడుకున్న వీఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు

- ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు కంట్రోల్ రూమ్
- ఎన్నికల నిబంధనలను పాటించాలి
- స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలి
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 9 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలలో ఉంటుందన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్, నిబంధనలను ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని చెప్పారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 10, 13న స్క్రూట్నీ నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1950 నెంబర్, కంట్రోల్ రూమ్, ఎన్‌జీఆర్ఎస్, సీ- విజిల్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉండగా దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నియోజకవర్గాలు పూర్తిగా మన జిల్లాలోని ఉన్నాయి. మిగతా రెండు నియోజకవర్గాలైన మునుగోడు, నకరికల్ మాత్రం ఇతర జిల్లాల మండలాలతో కలిసి ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 14,26,480 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ట్రాన్స్ జెండర్లు 120 మంది ఉండగా, మహిళా ఓటర్లు 7,17,436 మంది, పురుష ఓటర్లు 7,08,924 మంది ఉన్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 1,766 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా, పట్టణ ప్రాంతాలలో 356, గ్రామీణ ప్రాంతాలలో 1,410 ఉన్నట్లు తెలిపారు. అంతేగాక ప్రతి నియోజకవర్గంలో స్త్రీలకు, వయోవృద్ధులు, వికలాంగులకు, యువత కోసం ప్రత్యేక నమూనా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 521 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. సీ-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఎంసీఎంసీ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యయ నిర్ధారణ టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన నగదును సీజ్ చేయడానికి జెడ్పీ సీఈవో, డీసీఓ ట్రెజరీ ఆఫీసర్ల చేత ఒక కమిటీ పని పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 10,177 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అత్యధిక మంది ఓటింగ్‌లో పాల్గొనేలా కృషి చేయాలని తెలిపినందున మీడియా ద్వారా ఓటర్లను చైతన్యపరిచి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలనికోరారు. ఇతర సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1950 ను సంప్రదించాలన్నారు. ఇక నుండి రాజకీయ పార్టీలు సభలు నామినేషన్ వేయకముందు నిర్వహిస్తే ఆ ఖర్చులను పార్టీల ఖర్చుల కిందకు వస్తాయన్నారు. అదే అభ్యర్థి నామినేషన్ వేస్తే ఆరోజు నుండి ఆ అభ్యర్థి ఖర్చులకి కిందకు వస్తాయన్నారు.




జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్‌శాఖ తరపున ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేగాక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తుకు సెంట్రల్ ఫోర్స్ కూడా వస్తుందని తెలిపారు. అదే విధంగా జిల్లాలో మద్యము, డబ్బు పంపిణీని అరికడతామని చెప్పారు. రాజకీయ పార్టీల సభలు నిర్వహించాలంటే ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తాం అన్నారు. లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు చేసి ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీపీఆర్ఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లల ఆకలి తీర్చడానికి అప్పులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు
- కలెక్టరేట్‌ను ముట్టడించిన మధ్యాహ్నభోజన కార్మికులు



నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

పేద పిల్లల ఆకలి తీర్చడానికి అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజనం ఏజెన్సీ లు నడుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు మూడు వేలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటికీ విడుదల చేయక పోవడం అన్యాయం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజనం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న వంట కార్మికులు ఎవ్వరి చేయని తక్కువ వేతనం రూ.3000 పని చేసువాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. 22 ఏండ్లుగా కేవలం 1000 రూపాయలతో పని చేసిన కార్మికులు కొన్ని సవంత్సరాలు గా పోరాటం చేయగా ఇటీవల కాలంలో 2000 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం పెంచిందన్నారు. కానీ ఆ డబ్బులు ఇంతవరకు కార్మికుల ఖాతాలో వెయ్యక పోవడం ఏమిటని ప్రశ్నించారు. పేద పిల్లల కొరకు ఎస్సీ, ఎస్సి వెనుకబడిన తరగతుల, మైనారిటీ వర్గాల మహిళలు ఏండ్ల తరబడి పని చేస్తున్న కానీ కనీసం కనికరం లేకపోవడం బాధాకరమన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షా ,కార్యదర్సులు గీత,చెరుకు యాకలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు,రణపంగి కృష్ణ ,యకూబ్ ,వట్టే పు సైదులు, మల్లెల ప్ వెంకన్న ,నాగమ్మ ,మణెమ్మ ,అమీన ,సావిత్రిలక్ష్మీ,ఉమా, ఉపేంద్ర, మంగమ్మ, తీర్పమ్మ, అన్నపూర్ణ మ్మ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల సొసైటీలకు భూములు కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లాలోని సహకార సంఘాల సొసైటీలకు భూములు కేటాయించాలంటూ తెలంగాణ ఎరుకల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 56ను అన్ని మండలాల్లోని సొసైటీలకు ప్రభుత్వం ఇచ్చి అమలు చేయుట గురించి ఎరుకల ఎంపవర్మెంట్ స్కీం సంబంధించి జిల్లాలో సహకార సంఘాల సొసైటీలకు లోన్లు, భూములు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుతడి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మనుపటి అంజి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కావడి ప్రవీణ్, కుతాటి అఖిల్, బిజీలో లక్ష్మి, రస్తపురం యాదగిరి, జిల్లా కార్యదర్శి బెలంకొండ సామిల్, రాజు, వెంకటేష్, నవీన్, రవి, పెంటయ్య ఆంజనేయులు, రమేష్, బాలయ్య, శివరాజ్, బాల నరసింహ, ఉపేందర్, యాదగిరి, పరశురాంలు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనమివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు

దండెంపల్లి సత్తయ్య



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్యశాఖలో 104 కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పలికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఈనెల 3 నుండి 6 వరకు నాలుగు రోజులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి అక్టోబర్ 7న చలో వైద్యా ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సోమవారం నుండి నిరవధిక సమ్మె చేపట్టారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్ కుమార్, మజీద్ అలీ, శివ, చరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి లావణ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**పవర్లూమ్ కార్మికులకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి**

జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం నల్లగొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న పవర్లూమ్ కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి వర్క్ షెడ్డు ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇండస్ట్రియల్ ఏరియా అర్జాలబావి ప్రాంతంలో సీపీఐ(ఎం) శాఖ విస్తృత సమావేశం పెండెం బుచ్చి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని పేదలను గుర్తించలేదని ఆరోపించారు. పవర్లూమ్ కార్మికులకు ఇండ్లు లేక మరణించిన సందర్భంలో కిరాయిండ్లవారు ఉండనీయకపోవడంతో రోడ్లమీద వేసుకొని ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పవర్లూమ్ కార్మికుడికి 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి నాలుగు మరమగ్గాలు సబ్సిడీతో ఇచ్చి కార్మికుడిని ఓనర్‌గా చేసే సిరిసిల్ల ప్యాకేజీని నల్లగొండకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఇండస్ట్రియల్ ఏరియాలో మున్సిపల్ అధికారులు ఎలాంటి పనులు చేపట్టడం లేదని అన్నారు. ఇండస్ట్రియల్ ఏరియాను మున్సిపల్ వారు స్వాధీనం చేసుకొని డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చేనేత కార్మికుల తరహాలో త్రిఫ్ట్ పండు పథకాన్ని డబుల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ ఏరియా శాఖ సభ్యులు దొమ్మాటి సైదులు, దేవులపల్లి గిరిబాబు, నిమ్మనగోటి సైదులు, సలీమ్, సైదులు, వెంకన్న, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులకు దళిత బంధు ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత బంధు అర్హులకు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం అనర్హులకు దళిత బందు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అందరికీ దళిత బంధు ఇవ్వాలని పాలకీడు మండలం బొత్తలపాలెం హనుమయ్య గూడెం,గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామాలకు చెందిన దళితులు కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ కార్యకర్తలకి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వారికి దళిత బంధు ఇవ్వడం లేదన్నారు. దళిత బంధువులో జరిగిన అవినీతి అక్రమాలపై స్వచ్ఛందంగా తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినా పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని దళిత బంధు లబ్ధిదారులను అర్హులను ఎంపిక చేయాలని అనరుల పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రియాంకకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితులు వెంకటేశ్వర్లు,సందీప్,సతీష్, మాధవి,నీరజ,మధు,నరేష్, వెంకన్న,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మోసపు వాగ్దానాలను నమ్మకండి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బీఆర్ఎస్ పార్టీ మోసపు వాగ్దానాలు నమ్మవద్దని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై చేస్తున్న యాత్రలో భాగంగా అల్లాపురం, పీపల్ పహాడ్, ఎ నగండితండ, దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం నుండి అల్లాపురం వరకు ఉప ఎన్నికలో దేవలమ్మ నాగారంలో రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన హామీని గెలిచాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరిచిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్,మండల,టౌన్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్,నారాయణపురం మండల కాంగ్రెస్ ఏపూరి సతీష్,అరుణ్,వెంకటేష్,అర్ధ జనార్దన్ రెడ్డి, కోమటిరెడ్డి అచ్చిరెడ్డి,బుచ్చిరెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్,నీలు నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పెద్ద కొండూరు గ్రామంలోని యాదవ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని అఖిలభారత యాదవ సభ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ తెలిపారు. పెద్ద కొండూరు స్థానిక సర్పంచి కాయితి రమేష్ గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి లతో కలిసి సోమవారం యాదవ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం పాండు రెడ్డి,గుండెబోయిన ఇస్తారి యాదవ్, గుండెబోయిన ఐలయ్య యాదవ్,కృష్ణ యాదవ్, శ్రీశైలం యాదవ్,మహేష్ యాదవ్,కిరణ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయినిగూడెంలో మహిళల రాస్తారోకో

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం సాయంత్రం దళిత మహిళలు రాస్తారోకో నిర్వహించారు. రాయినిగూడెం గ్రామానికి దళితబంధు పథకం కింద 14 మందిని ఎంపిక చేశారని లబ్ధిదారుల ఎంపికలో దళారులకే పెద్దపీట వేశారని మహిళలు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి నిజంగా పనిచేసిన వ్యక్తులు కనుమరుగు వుతున్నారని నిరుపేద కుటుంబాలకు చెందిన అనేక మంది అర్హులై ఉన్నప్పటికి వారిని కాదని దళారులు చెప్పిన వారిని ఎంపికచేశారని వారు ఆరోపించారు. బిఆర్ ఎస్ పార్టీకి ఆదరణలేని సమయంలో గ్రామశాఖ అధ్యక్షులుగా సంవత్సరాల తరబడి పనిచేసిన వ్యక్తి నేడు దళితబంధు పథకానికి అర్హతలేని వ్యక్తిగా మిగిలిపోయాం. అని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో పేదోడు పేదవాడిగానే ఉంటున్నారని దళితబంధు పథకం ఎంపికను వ్యతిరేకిస్తు కోదాడు - మిర్యాలగూడ రహదారిపై మహిళ ఆలు రాస్తారోకో నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో దోసపాటి సంపూర్ణ రాంబాయి, మౌనిక, సైదమ్మ, మైసమ్మ, రమణ, వీరకుమారి, తిరుపమ్మ, బుజ్జమ్మ, కామేశ్వరమ్మ, నాగమణి, ధనమ్మ లాజరమ్మ, పద్మ, నాగమణి, మరియమ్మ, శైలజ, విమల, లచ్చమ్మ వెంకరత్నం, లిమిక్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండల కేంద్రంలో పలు వార్డులలో నిధులు మంజూరైన సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణంకు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మల శరత్‌బాబు, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శీను, మాజీ ఉపసర్పంచి పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, వార్డు మెంబర్లు పందుల నరసింహ, ఈద రాములు, ఎడవెల్లి సత్యవతి సురేష్, యాట రామస్వామి, వై.శంకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు దుబ్బ రవి, అయితే గోని విజయ్‌గౌడ్, దుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

- నవంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 30 న పోలింగ్
- డిసెంబర్ 3 న కౌంటింగ్
- దూకుడు పెంచిన బీఆర్ఎస్
- అభ్యర్థుల ఎంపికలో హస్తం, కమలం
- ఎన్నికలకు సమయత్తం అవుతున్న కార్యేడ్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల నగారా సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం మోగించింది. ఐదు రాష్ట్రాల్లో నిర్వహించే ఎన్నికల్లో భాగంగా తెలంగాణను కూడా ఒకేసారి చివరి విడతలో ఎన్నికల నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించి వెంటనే కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. నవంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజు నుంచి నవంబర్ పదో తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. నవంబర్ 13న స్క్రూటినీ, 15న పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు. నవంబర్ 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు 13 రోజులపాటు ప్రచారం చేయనున్నారు. నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

**మొదలైన రాజకీయ సందడి**

తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికలకు కేవలం 50 రోజులు మాత్రమే గడువు ఉండడంతో అన్ని పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను షెడ్యూల్‌కు 53 రోజుల ముందే బీఆర్ఎస్ ప్రకటించింది. ప్రచారంలో అన్ని పార్టీల కంటే గులాబీ పార్టీ ముందంజలో



ఉంది. హస్తం, కమలం పార్టీలు అభ్యర్థుల ఎంపికకు ఇంకా కసరత్తు చేస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలు ఆచితూచి అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అనుభవాలు, సామాజిక సమీకరణాలు, ఆర్థిక, ప్రజా బలం ఆధారంగా పరిశీలిన చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో హస్తం అభ్యర్థులను ప్రకటిస్తామని ఆ పార్టీ నేతలు చెప్పుండగా ఏదైనా 18, 19 తేదీల్లో కమలం పార్టీ అభ్యర్థులు ఖరారు కానున్నారు. ఎన్నికలకు కార్యేడ్లు సమయత్తం అవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మిర్యాలగూడలో ప్రగతి నివేదన సభ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పర్యటన ఉండగా చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది. కమలం పార్టీ నేతలు బూత్ లెవెల్ అధికారులతో సమావేశం జరుపనున్నారు. హస్తం నేతలు కార్యకర్తల సమావేశంలో బిజీగా ఉన్నారు.

**అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్**

ఎన్నికల షెడ్యూలు వెలవడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. పోలీసులు ఎన్నికల అధికారులు అప్రమత్తమయ్యారు. డబ్బు మద్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. పంతంగి, మునగల, మాడుగులపల్లి టోల్గేట్‌ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ప్రధానంగా 50 వేలకు మించి డబ్బు రవాణా జరిగితే వాటిని సీజ్ చేసి ఆధారాలను సేకరిస్తున్నారు. అదేవిధంగా డబ్బు ఇతర గిఫ్టుల రవాణాపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రధానంగా ఆంధ్ర సరిహద్దులైన వాడపల్లి, నాగార్జునసాగర్ కోదాడ ప్రాంతాలలో ప్రత్యేక పోస్టులను ఏర్పాటు చేశారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. కృష్ణ వాగు నుంచి ఆంధ్ర ప్రాంతానికి పడవలపై దృష్టి పెట్టారు. పట్టణాల్లో గ్రామాల్లో ప్రధాన ప్రాంతాల్లో ఆయా పార్టీల ఫ్లెక్సీలు, తోరణాలు, జెండాలను అధికారులు తొలగిస్తున్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు చేసే ముందు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

## రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-మునగాల



రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం మునగాల వద్ద వున్న ప్రధాన రెగ్యులేటర్ నుంచి ముక్త్యాల బ్రాంచి కెనాల్ కు షె ట్టర్స్ ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రై తుల నీటి అవసరాలను దృష్టిలో వుం చుకొని సీఎం కేసీఆర్ నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో బావులు బోర్ల కింద సాగు చేసిన పంట పొలాలకు నీటి ఎద్దడి దాపురించిందన్నారు.రైతుల ప్రజాప్రతినిధుల విజ్ఞ ప్తులను ప్రభుత్వం పరిగణనలోకి తీసు కొని పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుందన్నారు. కోదాడ. హుజూర్‌నగర్ నియోజకవర్గ రైతాంగానికి కా ల్వ చివరి భూములకు నీరందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.10 రోజుల పాటు సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి రైతుల ను ఆదు కుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు ర మేష్,మునగాల. తాడువాయి ఆకుపా ముల సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారా ములు,వల్లపురెడ్డి రామిరెడ్డి. మునగా ల గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, బీఆర్ఎస్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ, నాయకులు వుప్పుల యుగంధర్ రెడ్డి,ఎలకా నరేందర్ రెడ్డి, ఎల్పి.రామయ్య, నల్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2లక్షలా42 వేలా711 మంది ఓటర్లు

నవతెలంగాణ- హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 2లక్షల 42 వేల 711 మంది ఓటర్లు ఉన్నారు. మండలాల వారిగా చూస్తే నేరేడుచర్ల మండలంలో పురుష ఓటర్లు 16,777, స్త్రీ ఓటర్లు 17,491, థర్డ్ జెండర్ 1 ,మొత్తం 34 వేల 269 మంది ఉన్నారు. అదేవిధంగా పాలకీడు మండలంలోపురుష ఓటర్లు 9904, స్త్రీ ఓటర్లు 10374 ,థర్డ్ జెండర్ జీరో మొత్తం 20,278 మంది ఓటర్లు ఉన్నారు. మఠంపల్లి మండలంలో పురుష ఓటర్లు 17844, స్త్రీ ఓటర్లు 18396, థర్డ్ జండర్ ఒకటి మొత్తం 36,241మంది ఓటర్లు ఉనానరు. మేళ్లచెరువు మండలంలో పురుష ఓటర్లు 16, 018, స్త్రీ హోటల్లో 16,581, థర్డ్ జెండర్ ఒకటి మొత్తం 32,600, చింతలపాలెం మండలంలో పురుష ఓటర్లు 12566 స్త్రీ ఓటర్లు 12948 థర్డ్ జెండర్ జీరో మొత్తం 25514 హుజూర్ నగర్ మండలంలో పురుష ఓటర్లు 23695 ,స్త్రీ ఓటర్లు 25187 ,థర్డ్ జెండర్ ఏడు మొత్తం 48 889, గరిడేపల్లి మండలంలో పురుష ఓటర్లు21860, స్త్రీ ఓటర్లు 23053 ,థర్డ్ జెండర్ ఏడు, మొత్తం 44920 మంది ఉనానరు. మొత్తం ఏడు మండలాల్లో పురుష ఓటర్లు 1 లక్ష1 8664 స్త్రీ ఓటర్లు లక్షా 2 4030 థర్డ్ జెండర్స్ 17 మొత్తం ఓటర్లు 2 లక్షలా 4 2 వేలా711 ఉన్నారు. నియోజకవర్గం మొత్తం 308 పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ అందరివాడు

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ -తుంగతుర్తి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కులాలు అన్ని వర్గాల వారికి సంబంధించిన మహనీయులని కేవలం మాల మాదిగలకే పరిమితం కాదని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో సాధన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ మేరకు బడుగు బలహీన వర్గాల మహిళలు నేడు చట్టసభల్లో ఉన్నారంటే అది అంబేద్కర్ పుణ్యమేనని అన్నారు. కుల మతాలకతీతంగా ధనిక బీద తేడా లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం అదేవిధంగా ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రాల ఏర్పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ కృషి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న కాలంలో కూడా నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేసే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్,



డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, స్థానిక సర్పంచ్ పూలమ్మ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, సాధన యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఉన్నం చిన వీరయ్య

నవతెలంగాణ-నిడమనూరు



కాంగ్రెస్ మాజీ మండల మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం చినవీరయ్య సోమవారం మండల కేంద్రంలోని వెంకట్ రాహుల్ నివాసంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌కు రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ చేరారు. ఆయనకు జానారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ రాష్టాన్ని లూటీ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్, రాహుల్ , కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంకథి వేంకట రమణ, ఎంపీటీసీ విశ్వనాదుల రాణి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన

- ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన ముందుకు సాగుతుందని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో, పెద్ద గూడెం, చిన్నగూడెం గ్రామంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ నిధుల ద్వారా మంజూరైన 30 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి కేసీఆర్ పాలన సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, అనుముల ఎంపీపీ సుమతి పురుషోత్తం, స్థానిక సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, కూరాకుల చంద్ర కళ, పోషం కోటిరెడ్డి, ఉప సర్పంచ్ చందా నాగిరెడ్డి, మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, పిడిగం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**కుల వృత్తులకు పూర్వ వైభవం**

కేసీఆర్ పాలనలో కుల వృత్తులకు పూర్వ వైభవం సంతరించుకుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శిరసనగ్రామ చెరువులో చేప పిల్లలను చెరువులో వదిలి మాట్లాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లలను వదులుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు సబ్సిడీపై లగేజీ ఆటోలు, మోపెడు, పరికరాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, ఎంపీపీలు భగవాన్ నాయక్, సుమతి పురుషోత్తం, స్థానిక సర్పంచ్ దొరేపల్లి అంజయ్య, పెద్దగూడెం సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాక్షేత్రంలో గెలవాలంటే వ్యక్తిత్వం ముఖ్యం'

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజాక్షేత్రంలో గెలవాలంటే వ్యక్తిత్వం ముఖ్యమని, పార్టీ గుర్తు, డబ్బు తర్వాత విషయమని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. సోమ వారం మండలంలోని తాటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కొత్తవారిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ ఓటు బ్యాంకు, ప్రభుత్వ వ్యతిరేక ఓటు, కొత్త వారికి అవకాశం ఇవ్వాలనుకొనే వారి ఓటుతో సులభంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. నాడు కోమటిరెడ్డి బ్రదర్స్ సూచనతో వ్యాపారవేత్తగా ఉన్న తాను రాజకీయాలలో ఉంటే మేలు జరుగుతుందని చెప్పడంతో వారిని స్ఫూర్తిగా తీసుకొని పార్టీలో చేరి పార్టీ ప్రతిష్టత కోసం పని చేసినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో సుమారు 6, పార్టీ కార్యక్రమాలు చేసి పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటిస్తే 50 వేల మెజార్టీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కారంగి ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు వార్డు మేంబర్ నూక సుధాకర్, మల్లయ్య, రాజు, రాంబాబు, రాము, అంజయ్య, రాములు, వెంకన్న లింగయ్య, రమేష్, గోపి, శ్రీను, రాజేష్, సైదులు, బాలకృష్ణ, కొండయ్య, జానీ, శంకర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## అపోహాలు అవసరం లేదు

- కలిసి పని చేద్దాం.. గెలుపుకు కృషి చేద్దాం..
- మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పాత క్యాడర్‌కు ఎటువంటి అపోహలు అవసరం లేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచన మేరకు తాను పనిచేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోమటిరెడ్డి సలహా మేరకే సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వేముల వీరేశమును సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, నాయకులు లింగాల వెంకన్న, కొండ అంజమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న బీఆర్ఎస్

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



బీఆర్ఎస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో 417 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 ముందు మునుగోడు అభివృద్ధి శూన్యమని తన గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టానటువంటి అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు.

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

మండలంలోని లెంకలపల్లి, వట్టిపల్లి, మర్రిగూడ గ్రామాలలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

- గోడలపై రాతలు తొలగించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాజకీయ పార్టీలు, పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్పీ అపూర్వరావుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సంఘం ప్రకటించిన తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల షెడ్యూల్, ఓటర్ జాబితా, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, 77(1), 127ఏ ప్రకారం నిబంధనలు, ఐపీసీ171హెచ్,171 బీ,171సీ నిబంధనలు వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు పరిమితి ఉందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రదేశాల్లో 24 గంటల్లో, రైల్వే స్టేషన్‌లలో 48 గంటలలో, ప్రైవేట్ ఆస్తులు గోడలపై ప్రచార రాతలు, పోస్టర్‌లు తొలగించాలని తెలిపారు. ఎన్నికల వ్యయ నియంత్రణకు, ఎంసీసీ అమలుకు ఏఈఓలను, అకౌంటింగ్ టీమ్‌లు, వీఎస్టీవీటీఎఫ్, ఎస్టీ, ఎంసీసీ టీమ్‌లను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో పీ.నర్సిరెడ్డి సీపీఐ(ఎం), మల్లికార్జున్(టీడీపీ), శంకర్‌నాయక్, అశోక్(కాంగ్రెస్), ఎండీ.రజీ యుద్దిన్(ఎంఐఎం), పీ.లింగ స్వామి(బీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్

- మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ ఎద్దిరెడ్డి రాజా

నవ తెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజ అన్నారు. సోమవారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు అడ్డగోలుగా హామీలు ఇస్తున్నారని, ఆ హామీలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో ఇప్పుడు లేదన్నారు. గత పది సంవత్సరాలుగా మంత్రిగా ఉన్న విద్యు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కుల సంఘాలు, యూనియన్లకు చేరవేస్తూ ప్రొసీడింగ్ లేకుండా శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. ఎవరైతే పార్టీలో అసంతృప్తులు ఉన్నారో వాళ్లకు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 6 డిక్లరేషన్ తో కెసిఆర్ కు మైండ్ బ్లాక్ అయిందన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. టిఆర్ఎస్ నుంచి, బిఆర్ఎస్ పార్టీగా అవతరించిందని అయితే మహారాష్ట్రలో ఖాళీ అయిందని నేడు తెలంగాణలో కూడా ఖాళీ అవుతుందని అన్నారు. ఎలక్షన్లు రాగానే తెలంగాణ వాదం ఎత్తి, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ఎత్తుగడతో తెలంగాణ వాదాన్ని తీసుకొస్తారని అన్నారు. ఈ సమావేశంలో శనగాని రాంబాబు గౌడ్, నేరెళ్ల మధు, కొండగడుపుల సూరయ్య, సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి గౌడ్, కళ్యాణ్, సాజిద్ ఖాన్, దున్న బాబు, పోలగాని ఉపేందర్, రాచకొండ దేవయ్య, కొండ రాజేష్, కారింగుల వేణు, ఉప్పల మధు, తండు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని గోల్నేపల్లి గ్రామంలో రూ.12 లక్షల సిడిపి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మండలంలోని అక్కంపల్లిలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను, రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నర్సింహప్రారంభించారు. మండలంలోని జంగారెడ్డిపల్లెలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతి భవనాన్ని సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ ప్రారంభించారు. జంగారెడ్డిపల్లెలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాలేదని, గ్రామంలోని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, అధికారుల అనుమతి లేకుండా సర్పంచ్ ఏకపక్ష నిర్ణయంతో నూతన గ్రామ పంచాయతి భవనం ప్రారంభిస్తున్నారని అదే గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటేష్ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో. సురకంటి వెంకట్ రెడ్డి, కల్కురి నర్సింహా, దేశిరెడ్డి వీరారెడ్డి, కనక బోయిన

## ప్రగతి నివేదన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మాడుగులపల్లి

అక్టోబర్ 10 వ తారీఖు మంగళవారం మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించే ప్రగతి నివేదన సభకు హాజరవుతున్న కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకురుల సమావేశంలో మాట్లాడారు. ఈ సభకు దాదాపు 5000 కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోఆప్షన్ మోషనలి, పీఏసీఎస్ చైర్మెన్ జేరిపోతుల రాములుగౌడ్ ఉన్నారు.




## బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నలా ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలను కానుకగా పంపిణీ చేస్తున్నట్లు జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాలెం చందుపట్ల గ్రామంలో బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏకుల కవిత విజయ్ కుమార్, చందుపట్ల ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ, మాజీ ఎంపిటిసి ర్సింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడునవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి కేశవరాజు, యూత్ అధ్యక్షుడు కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

**ఆలేరు టౌన్ :** ఆలేరు పురపాలక సంఘంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బతుకమ్మ చీరలను సోమవారం పంపిణీ చేసిమాట్లాడారు. ఈ కార్యక్రమంలోమ 3వవార్డు కౌన్సిలర్ బేతి. రాములు, ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, వార్డు అధ్యక్షులు ఆలేటి కిషన్, బింగి నర్సింలు, జింకల భరత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునర్‌నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శివాలయ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి రూ.40 లక్షలు మంజూరు అయినట్లు గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ సోమవారం తెలియజేశారు. నిధుల కేటాయింపు కొరకు స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలు కృషి చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.32 లక్షలు మంజూరు చేయగా కాంట్రిబ్యూషన్‌గా తను ఎనిమిది లక్షలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## కాన్షిరాం వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాన్యవార్ కాన్షిరాం వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ బహుజన రాజకీయాల స్ఫూర్తి ప్రదాత అణగారిన ప్రజలలో మేము రాజకీయం చేయగలం నమ్మకానికి నిరూపించిన వ్యక్తి అన్నారు. కాన్షిరాం త్యాగం చిరస్మరణీయంగా నిలిచి పోతుందన్నారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో డాక్టర్ విశారధన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి వినోద్ యాదవ్ , జిల్లా నాయకులు గాలయ్య, లింగస్వామి, నర్సింగ్, మహేష్, సంజీవ, సాయికుమార్, మహేష్, సాయి కిరణ్, తరుణ్‌లు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో అన్నప్రాసన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1 లో సోమవారం ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాక నగేష్‌యాదవ్, అంగన్వాడీ టీచర్ ఐతగోని అండాలు, చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్,ఎస్.పి.అపూర్వ రావు, అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ లతో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రయివేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు.

## పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి బస్తాలను రైతులు చూసుకోవాలి

దేవిరెడ్డి బాల వెంకటరెడ్డి
నవతెలంగాణ- చింతలపాలెం

పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్ లో మిర్చి బస్తాలను రైతులు చూసుకోవాలని స్టోరేజ్ యజమాని దేవిరెడ్డి బాల వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెనివార్యమైన కారణాలతో తన కోల్డ్ స్టోరేజ్ ఇబ్బందుల్లో ఉందని, కోల్డ్ స్టోరేజ్ నుంచి కొన్ని బస్తాలు మిస్ అయినట్టు సమాచారం అందిందని పేర్కొన్నారు. రైతులందరూ కోల్డ్ స్టోరేజ్ దగ్గరికి వచ్చి వారి యొక్క బస్తాలను చెక్ చేసుకొని , బస్తాలను కోదండరాం కోల్డ్ స్టోరేజ్ కి గాని, సత్యదేవ కోల్డ్ స్టోరేజ్ కి గాని తరలించుకోవాలని కోరారు. దీనికి గాను మీరు కోల్డ్ స్టోరేజ్ కి ఎటువంటి కిరాయి చెల్లించక్కర్లేదని, దయచేసి తనను క్షమించగలరని పేర్కొన్నారు. వివరాలకు ఈ 8008885375.నెంబర్ కి ఫోను చేయాలని పేర్కొన్నారు.

## లక్ష రూపాయల విరాళం

నవతెలంగాణ- కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి ఎస్వి కళాశాల అధినేత ముత్తినేని సైదేశ్వర రావు రూ.5లక్షల రూపాయలు ప్రకటించి సోమవారం లక్ష రూపాయలు చెక్కు రూపంలో కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు , కోశాధికారి ముత్తావరపు రామారావు, ఏర్నేని శ్రీరామ్ , కొల్లు సత్యనారాయణ , సమక్షంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏర్నేని వెంకటరత్నం ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు ఏర్నేని శకుంతల వెంకటేశ్వరావు దాతలుగా ఇచ్చినటువంటి రెండెకరాల స్థలం నందు కళ్యాణ మండపం నిర్మాణ నిమిత్తం విరాళంగా అందించినట్లు ఎస్వీ కాలేజీ అధినేత ముత్తినేని సైదేశ్వరరావు తెలిపారు . కళ్యాణ మండపం త్వరగా పూర్తి చేయాలని అందరి సహాయ సహకారాలు కళ్యాణ మండపానిర్మాణానికి అందాలని నా వంతుగా ఇంకా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో సోమవారం తిరుమలగిరి, నాగారం మండలాలకు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే .గాదరి కిశోర్ కుమార్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి బీఆర్ఎస్‌లోచేరారు. అలాగే జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సమక్షంలో పార్టీ లో చేరారు. నూతనంగా బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ప్రభుత్వ పథకాలన్నీ బీఆర్ఎస్ వాళ్లకే ఇవ్వడం అన్యాయం

నవతెలంగాణ -నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలైన ,దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి పథకాలలో పేదలకు అన్యాయం జరిగిందనిఅక్రమార్గాన అనర్హులైన బీఆర్ఎస్ పార్టీ నాయకులకే పథకాలన్నీ కట్టబెడుతున్నారని అఖిలపక్షం నాయకులు విమర్శించారు. సోమవారం పట్టణ కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు కొనతం చిన్న వెంకటరెడ్డి దూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతూ తమ పార్టీ సభ్యులకేసంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు సామాన్య మానవులకి అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి , సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ , సీపీఐ నాయకులు ధూళిపాల ధనంజయ నాయుడు, టీడీపీ నాయకుడు పాల్వాయి రమేష్, జనసేన నాయకుడు సరికొప్పుల నాగేశ్వరరావు బిఎస్పి నాయకుడు రాపోల్ నవీన్, కౌన్సిలర్స్ బచ్చులకూరి ప్రకాష్ రనపంగ నాగయ్య, రావుల సత్యం చిలకరాజు శ్రీను, నీల రామ్మూర్తి పిచ్చిరెడ్డి పాండు నాయక్ జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల సందర్శనకు వెళ్లిన రైతులు

నవతెలంగాణ-నాగారం

ఆయిల్ పామ్ సాగు పైన రైతులకు అవగాహన కలిపించేందు స్టడీ టూర్ లో బాగంగా నాగారం మండలం లోని రైతులను ఖమ్మం జిల్లాకు విజ్ఞాన యాత్రకు తీసుకు వెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉద్యాన శాఖ,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులను తీసుకువెళ్లారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి , ముదిగొండ మండలాలలో సాగుచేస్తున్న ఆయిల్ పామ్ తోటలను రైతులు సందర్శించారు.ఆయిల్ పామ్ తోటల సాగులో ఇబ్బందులు ,లాభ నష్టాల గురించి అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. .ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఉద్యాన అధికారి వి స్రవంతి ,తిరుమలగిరి ఏ ఈ ఓ కె వెంకట్ రెడ్డి , మేనేజర్ జె హరీష్ ఫీల్డ్ అసిస్టెంట్ లు రంగు ముత్యంరాజు , ఎలగందుల రమేష్ , రైతులు మాల్యాల అశోక్ ,గట్టు రవీందర్ ,పొదిల్ల వెంకన్న ,అంజయ్య , నామాల మల్లయ్య ,మల్లేష్ ,మంగడుదల మహేష్ ప్రశాంత్ తో పాటు పలువురు రైతులు వెళ్ళారు.